విశాలాంధ్ర కృష్ణా జిల్లా

ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన సీఎం జగన్

విశాలాంధ్ర-చల్లపల్లి : ఒక్క ఛాన్సు అంటూ తిరుగులేని ఆధిక్యంతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్ అనతికాలంలోనే రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారనీ, రాష్ట్రాన్ని అప్పులమయంగా మార్చి అభివృద్ధిలో వెనక్కు నెట్టారని తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్ (రాజా) పేర్కొన్నారు. అభివృద్ధిప్రదాత, విజనరీ లీడర్ చంద్రబాబునాయుడు పరిపాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. టీడీపీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం లక్ష్మీపురం శివారు పుచ్చగడ్డలో బుధవారం జరిగింది. పుచ్చగడ్డలో ఇంటింటికీ వెళ్లిన రాజా ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గత ప్రభుత్వానికీ, వైసీపీ ప్రభుత్వానికీ ఉన్న తేడాలను, నేటి అరాచక పాలనను, అభివృద్ధిలేమిని గమనించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో పేదవర్గాల్లోని కుటుంబంలో ఎవరైనా మరణిస్తే వారికి నెలరోజుల్లోగా చంద్రన్న భీమా పథకంలో సహాయం అందేదనీ, కానీ నేడు భీమా పథకాన్ని ఇంటికి ఒక్కరికే పరిమితం చేయటమే కాకుండా భీమా పరిహారాలు కూడా సకాలంలో ఇవ్వటంలేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల

రాంబాబు, ఎంపీటీసీలు మాలెంపాటి శ్రీనివాసరావు, పైడిపాములు స్వప్న, క్లస్టర్ ఇన్చార్జి మోర్ల శివ, టీడీపీ నేతలు నిడమానూరి దిలీప్ కుమార్, మోర్ల ప్రసాద్, గొరిపర్తి సుబ్బారావు, బి.కనకదుర్గ, షేక్ నబీఘోరి, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ వ్యవస్థను వైసీపీలో విలీనం చేశారు

విశాలాంధ్ర-అవనిగడ్డ : రాష్ట్రంలో వైసీపీలో పోలీస్ వ్యవస్థను విలీనం చేశారా అన్న అనుమానం కలుగుతుందని మాజీ ఎంపీ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు అన్నారు. బుధవారం అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులో సమావేశంలో కొనకళ్ళ మాట్లాడుతూ రాష్ట్రంలో విధ్వంసకర అరాచకపాలన కొనసాగుతుందని అన్నారు. సోమవారం గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని వైసిపి అల్లరి మూకలు ధ్వంసం చేసిన నేపథ్యంలో దాడికి పాల్పడిన వారిని వదిలేసి దాడి చేశారని పోలీసులకు పిర్యాదు చేయడానికి వెళ్ళిన తెలుగుదేశం పార్టీ నేతలపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారన్నారు. ఇంతవరకు దాడికి పాల్పడిన వారిని ఎందుకు అరెస్ట్ చేయలేదని, గన్నవరం టి.డి.పి కార్యాలయంపై అసలు దాడి జరిగిందా లేదా అనేది పోలీసులు చెప్పాలని ఆయన కోరారు. దాడి చేసిన వారిపై కేసు పెట్టి అరెస్టు చేయకపోగా ప్రజాస్వామ్యాన్ని మంటకలిపేలా నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలో వై.సి.పి నేతలు కొడాలి నాని, వల్లభనేని వంశీల కంటే అభ్యంతరకర వ్యాఖ్యలు చేసేవారు

ఎవరైనా ఉన్నారా అని ప్రశ్నించారు. ఇవన్నీ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు అని రానున్న ఎన్నికలలో ప్రజలు ఓటు రూపంలో తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ సమావేశంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, జిల్లా పార్టీ మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎం.పి.పి బి.వి.ఎన్ కనకదుర్గ, కనకదుర్గమ్మ ట్రస్ట్‌బోర్డు మాజీ సభ్యురాలు విశ్వనాధపల్లి పాప తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు నిధులు ఇవ్వాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : ప్రజలచే ఎన్నుకొనబడిన సర్పంచులమే మాకు నిధులు ఇవ్వాలని చిన్నాపురం సర్పంచ్ గోపాలరావు అన్నారు. బుధవారం స్థానిక ఈశ్వర్ రెసిడెన్సిలో ఉమ్మడి కృష్ణా జిల్లాల సర్పంచుల విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థను, వలంటీర్ వ్యవస్థను పంచాయతీల పరిధిలోకి తీసుకురావాలని, 14, 15వ ఆర్థిక సంఘం నిధులను పంచాయతీ అకౌంట్లో వేయాలని, కేంద్ర నిధులు డైరెక్ట్‌గా సిఎఫ్ఎం ద్వారా కొత్త అకౌంట్‌లో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పంచాయతీ నుంచి ఏపని జరిగినా అది సర్పంచ్ తీర్మానం ద్వారా జరగాలని కానీ జరగటం లేదని, సర్పంచులు గౌరవ వేతనం రూ.3 వేల నుంచి రూ.15 వేల వరకు పెంచాలని, జాతీయ ఉపాధి హామీ పథకం కింద వచ్చే కేంద్ర ప్రభుత్వం నిధులను ఉపాధి హామీ చట్టం 2006, ప్రకారం సర్పంచ్‌లకు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గల్లా తిమోతి మాట్లాడుతూ 12,918 మైనర్ గ్రామపంచాయతీలకు 1984 నుంచి గత ప్రభుత్వాలు ఇచ్చిన మాదిరిగానే వీధి దీపాలకు తాగునీటి పథకాలకు పంచాయతీ ఆఫీసులకు ఉచితంగా విద్యుత్ ఇవ్వాలని, మైనింగ్‌సెస్, ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్ ప్రొఫెషనల్ టాక్స్, తలసరి గ్రాంటు, నీటి తీరువా,

రిజిస్ట్రేషన్ ఫీజు మొదలగు వాటిలో గ్రామ పంచాయతీలకు రావాల్సిన వాటా నిధులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వ స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు కార్యాచరణ చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా సర్పంచ్లు ఎం. వసంత్ కుమార్ , ఎం.రవి ప్రసాద్, ఏ. మారుతి రావు , ఎం. ఉదయ భాస్కర, పి. సుజాత, కె.సీతారామయ్య , డి. రాజేష్ ,షేక్ చాన్ భాషా, అజ్జ సంజయ్ రాజు, సుశీల, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-పెదపారుపూడి : ప్రకృతి వ్యవసాయం పై వనరుల కేంద్రంలో రైతులకు తగిన సూచనలు, సలహాలు ఢిల్లీ, చెన్నైలకు చెందిన సుమన్నతి టీం వల్లభనేని శ్రీరాజ్, ప్రవేశ్ శర్మ, సాయి ప్రసాద్, సోమయాజులు, అనూష్ నారంగ్ లు మండలంలో విస్తృతంగా పర్యటించి స్థానిక రైతు భరోసా కేంద్రంలో రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బుధవారం పై వ్యక్తులు మాట్లాడుతూ గోకృపమృతం, బీజామృతం, ద్రవ జీవామృతం, ఘన జీవామృతం, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, నిమ్మ కోడి గుడ్డు రసం, విత్తన గుళికలు తయారు చేసే విధానమును వివరించారు. ప్రకృతి వ్యవసాయంపై వాడే విధానంపై రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

కిషోర్‌కుమార్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర-అవనిగడ్డ : అర్థశాస్త్రంలో కారుమూరి కిషోర్ కుమార్‌కు డాక్టరేట్ ప్రధానం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎకనామిక్స్ అధ్యపకులుగా పనిచేస్తున్న కారుమూరి కిషోర్‌కుమార్‌కు ఆధార్ అనుసంధానంతో రేషన్‌సరుకుల పంపిణీతో రాష్ట్రంలోని సామాజిక, ఆర్థిక అంశాల మీద ప్రభావం కృష్ణాజిల్లా సర్వే ఆధారంగా పరిశోధనకు కిషోర్‌కు ఆర్థిక శాస్త్రంలో డాక్టరేట్ ప్రధానం చేశారు. కిషోర్ కుమార్ డాక్టర్ రాజశేఖర్ దగ్గర పరిశోధనను గతంలో చేశారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎకనామిక్స్ డిపార్ట్‌మెంట్ నుండి డాక్టరేట్ పొందిన కిషోర్ కుమార్ కృష్ణాజిల్లా పమిడిముక్కల మండలం ఐనపూర్ గ్రామానికి చెందిన కారుమూరి రెడ్డియ్య కుమారుడు. ఈ సందర్భంగా బుధవారం జూనియర్ కాలేజి తరుపున ప్రిన్సిపాల్ జి దుర్గా రమేష్ , అధ్యపకులు సింగం దిలీప్ కుమార్, కృష్ణారావు, శ్రీనివాసరావు, నాగరాజు, సుబ్బారావు అభినందనలు తెలిపారు.

ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న జగన్ : కాగిత

విశాలాంధ్ర-బంటుమిల్లి : బర్రిపాడులో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధినేత ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు కూనపురెడ్డి వీరబాబు నాయకత్వంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి కాగిత కృష్ణప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని, అవినీతి పరులు, ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నాయని అన్నారు. వైసీపీ నాయకులు గుండాలుగా మారి, రౌడీ రాజ్యం చేస్తూ పోలీస్ స్టేషన్‌లు వైసీపీ ఆఫీసులుగా, కొంతమంది పోలీస్‌లు వైసీపీ నాయకులుగా ప్రవర్తించటం గన్నవరంలో జరిగిన సంఘటన రుజువు చేస్తోందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొర్రా కాశీ, పార్లమెంట్ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి అంగర రంగనాథ్, క్లస్టర్ సూరిబాబు, సింగం సెట్టి శ్రీను, పార్లమెంట్ కార్యదర్శి ప్రవీణ్, బుపతి రమేష్, బిసి నాయకులు పొలగాని వాసు, రాజులపాటి రమేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కరాటేలో గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గుడివాడ : ఇటీవల జిల్లాలలోని వేమవరంలో జరిగిన ఓపెన్ కరాటే చాంఫియన్ షిప్పిన్ పోటిలలో డా॥కె.కె ఆర్స్ గౌతమ్ విద్యార్తులు ప్రతిభ కనబరిచడం అభినందనీయమని పాఠశాల ప్రిన్సిపల్స్ సత్యరామ్, జ్యోతిలు తెలిపారు. బుధవారం స్థానిక పాఠశాలలో విద్యార్థులను అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోచ్ ఎస్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గురువిందగుంటలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-పెదపారుపూడి : గ్రామీణ ప్రాంతాలలో గుడివాడ రోటరీ క్లబ్ సహకారంతో, ఉయ్యూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగించుకోవాలని, గుడివాడ రోటరీ క్లబ్ అధ్యక్షులు ముళ్ళపూడి రమణమూర్తి బుధవారం అన్నారు. మండలంలోని గురువిందగుంట ఆర్సీఎం చర్చి ఆవరణలో కంటి, పన్నులకు సంబంధించిన వైద్యులు డాక్టర్ బి. శిరీష, డాక్టర్ టి. రమ్య భావన 80 మందిని పరీక్షించి 18 మంది ఆపరేషన్ కు, 31 మంది కళ్ళజోళ్ళు వేయడానికి, మిగిలిన వ్యక్తులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ జి. నరేష్, అసిస్టెంట్ గవర్నర్ వై. రెడ్డయ్య చౌదరి, ఏ. సుబ్రహ్మణ్యం, జి. కిరణ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

మృతులకు మండలి నివాళులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : వేరు వేరు కారణాలతో మృతి చెందిన ఇద్దరికి మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఘన నివాళ్ళు అర్పించారు. మండల పరిధిలోని రామకోటిపురం తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు రేపల్లె అంకినీడు భార్య రమాకుమారి అకాల మరణం చెందడంతో గురువారం అంకినీడు స్వగ్రామానికి మండలి వెళ్ళి రామాకుమారి భౌతికాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి, అంకినీడును పరామర్శించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి ధైర్యం నింపారు. అవనిగడ్డ సివారు సీతాయలంకలో కంచర్ల రవి సతీమణి కంచర్ల భాగ్యలక్ష్మీ మంగళవారం అకాల మరణం చెందడంతో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ బుధవారం రవి స్వగృహానికి వెళ్ళి భాగ్యలక్ష్మీ భౌతికాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. రవి కి ధైర్యం చెప్పి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండలి వెంట మాజీ జడ్.పి.టి.సి జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, బొప్పన నందం, బొప్పన కాశీ విశ్వేశ్వరరావు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

బాలింతలకు పోషకాహారం ఇవ్వాలి : ఉమారాణి

విశాలాంధ్ర-కూచిపూడి : బాలింతలకు పోషకాహారం ఇవ్వాలని, పిల్లలకు మంచి భోజనం పెట్టాలని స్త్రీ శిశు సంక్షేమశాఖ ప్రాంతీయ ప్రాంతీయ సంచాలకులు కె.ఉమా రాణి ఆదేశించారు. మొవ్వమండలంలోని కారకంపాడు, మొవ్వ-2, పెదపూడి-1 కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గర్భవతులకు బాలింతలకు పిల్లలకు అందజేసే మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. సి.డి.పి ఓ.పి. భానుమతి, సూపర్వైజర్స్ ఏ సలీమున్నీసా, కే కళ్యాణి, కార్యకర్తలు బి. విశాలాక్ష్మి, జ్యోతి, ఝాన్సీ లతోపాటు పిల్లల తల్లులు, సహాయకులు పాల్గొన్నారు.

మీ ప్రతి స్టైల్.. లైఫ్ స్టైల్ ద్వారా మాత్రమే సాధ్యం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): లైఫ్‌స్టైల్, లేటెస్ట్ ట్రెండ్‌ల కోసం భారతదేశంలోని ప్రముఖ ఫ్యాషన్ హౌస్, స్టైలిష్ కొత్త కలెక్షన్‌ను లాంచ్ చేసింది, ఇది మీ సమ్మర్ వార్డ్‌రోబ్‌కి సరైన ఎంపికగా మారుతుంది. పూల ప్రింట్లు, ప్రకాశవంతమైన రంగులు లేదా పాస్టెల్ టోన్‌లను ధరించడానికి వేసవి, వసంతకాలం అనువైన కాలం. మహిళలందరికీ, అల్లం మృదువైన ప్యాలెట్‌లలో పాప్ రంగు సూచనతో చిక్ సిల్హౌట్‌లను కలిగి ఉంది. బోల్డ్ అబ్‌స్ట్రాక్ట్ ట్రిప్స్‌లో ఫుచ్‌సియా పింక్ అండ్ బ్రైట్ బ్లూ కలర్ కాంబోలు, అప్రయత్నంగా స్టైలిష్ ఇంప్రెషన్‌ను అందించే వన్-షోల్డర్‌లతో కూడిన కో-ఆర్డ్ సెట్‌లు ఉన్నాయి.సౌలభ్యం కోరుకునే వారి కోసం కోడ్ గాలులతో కూడిన లైట్ వెయిట్ ఫ్యాబ్రిక్స్‌లో అనేక రకాల సొగసైన అధునాతన దుస్తులను అందిస్తుంది.

పాఠశాలల విలీనానికి అధికారుల కసరత్తు

విశాలాంధ్ర-కూచిపూడి : పదిమందిలోపు విద్యార్థులు ఉన్న ఎంపీ ఎలిమెంటరీ పాఠశాలలను కిలోమీటర్ దూరంలోపు ఉండే పాఠశాలలో విలీనపరచడానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో మండల స్థాయి విద్యాశాఖ అధికారులు ఆ పాఠశాల వివరాలు సేకరించి సేకరించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపారు. మొవ్వ మండలంలో 1,2 తరగతులలో పదిమంది విద్యార్థుల కంటే తక్కువ ఉన్న పాఠశాలలను గుర్తించి జిల్లా విద్యాశాఖకు తెలిపారు. వివరాల ప్రకారం మండల పరిషత్ పాలనలోని ఎంపీ ఎలిమెంటరీ పాఠశాలల వివరాలు ఇవే.... మొవ్వ జె.జె.నగర్ లో7గురు, మొవ్వ (పిహెచ్‌డబ్ల్యు) అంబేద్కర్‌నగర్లో 4, నిడుమోలు లాకు పాఠశాలలో 4, నిడుమోలు శివారు వీరాయలంకలో 5, చిన ముత్తేవి రెగ్యులర్ పాఠశాలలో 4, పద్దరాయుడు తోటలో 9 మంది, కాజశివారు మట్ల మాలపల్లి ఎలిమెంటరీ పాఠశాలలో 7, అవురుపూడి(ఏ ఏ) పాఠశాలలో 4 విద్యార్థులు గల వివరాలను వాటికి సమీపంలోని పాఠశాలల వివరాలు అందజేశారు. నిడుమోలు శివారు వీరాయిలంక, కాజ శివారు మట్ల మాలపల్లి, పద్దరాయుడు తోట ఎంపీ ఎలిమెంటరీ పాఠశాలలు విలీనం అయ్యే హైస్కూల్‌కు 3 నుంచి 6 కిలోమీటర్ల దూరం వరకు ఉండటంతో భవిష్యత్తు ప్రణాళిక ఉన్నతాధికారులు తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని భావిస్తున్నట్టు సమాచారం.

నలుగురు విద్యార్థులు ఉన్న చినముత్తేవి రెగ్యులర్ పాఠశాల

కాగా సరిపడా విద్యార్థులు లేరనే నెపంతో ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయంపై ఉపాధ్యాయ సంఘాలు, వామపక్ష పార్టీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-కోడూరు : మండల పరిధిలోని 11 రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతూ కోడూరు మండల జనసేన అధ్యక్షులు మర్రే గంగయ్య బుధవారం తహశీల్దారు లతీఫ్ ఫాఫాకు వినతి పత్రాని అందచేసారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, కోట వెంకట రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి యలమర్రు విద్యార్థులు

విశాలాంధ్ర-పెదపారుపూడి : 66వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నంలో జరిగిన 14 సంవత్సరం లోపు ఖోఖో బాలికల, బాలుర విభాగంలో రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీలలో యలమర్రు జెడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థులు టి. నరేంద్రబాబు 9వ తరగతి బాలుర విభాగంలో, జి. అనిత ఏడవ తరగతి బాలికల విభాగములో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనరని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావెళ్ల వరుణ కుమార్ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ఈ పోటీలలో నలుగురు బాలికలు, ఇద్దరు బాలురు రాష్ట్రస్థాయి పోటీలలో ప్రశంసా పత్రాలు అందుకున్నారని ఆయన వివరించారు. ఈ విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు పి ఎస్. సోమేశ్వరరావును, విద్యార్థులను, ఉపాధ్యాయులు పి.సత్యనారాయణ, వి. సాంబశివరావు, పి. అంబేద్కర్, వి. పద్మావతి, బి ఎస్. మల్లేశ్వరరావు, ఎస్. కరుణ కుమార్, తదితరులు అభినందించారు.

చిన పారుపూడిలో గృహసారధుల సమావేశం

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని సచివాలయాల పరిధిలో ఇటీవల నిర్మించిన గృహసారదుల సమావేశం చిన పారుపూడి కళ్యాణ మండపంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్, ఎంపీపీ గోగం సురేష్ అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందే విధముగా గృహసారథులు, గ్రామ వాలంటీర్ల తో కలిసి పని చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు పార్టీలకు అతీతంగా అందించి అటు ప్రభుత్వానికి, ఇటు పార్టీకి మంచి పేరు తెచ్చే విధంగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన గృహసారుదులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నాయకులు గోళ్ళ సోమేశ్వరరావు, సచివాలయాల కన్వీనర్ల సంఘం మండల అధ్యక్షుడు జాజుల చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ

విశాలాంధ్ర-హనుమాన్ జంక్షన్: స్థానిక నూజివీడు రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ అవరణలో బుధవారం పేదలకు గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ఇళ్ళస్థలాలను పంపిణీ చేశారు. బాపులపాడు, వేలేరు గ్రామాలకు చెందిన 644 మంది పేదలకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నగేష్, జెడ్పీటీసీ గంగాభవాని, సర్పంచ్ సరిపల్లి కమలాబాయ్, తహశీల్దార్ నరసింహరావు, ఎంపీఓ ప్రభాకరరావు, నక్కాగాంధీ, అవిర్నేని శేషగిరిరావు, దయాల విజయనాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న గృహనిర్మాణాలకు గ్రహణం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వం గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన జగనన్న గృహ నిర్మాణ పథకం పనులు నత్త నడకగా సాగటం పట్ల సంబంధిత లబ్దిదార్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసారు. గుడ్లవల్లేరు మండలంలో మొత్తం 22 గ్రామ పంచాయతీల పరిధిలోనూ ఇందుకు సంబందించి లే అవుట్‌లను వేసారు. హడావుడిగా మెరక పనులను సైతం పూర్తిచేసారు.అంతవరకు బాగానే ఉంది. ఆ తదుపరే సమస్యలు మొదలయ్యాయి. లే అవుట్‌లల్లో గృహ నిర్మాణ పనులు చేపట్టి కొన్నింటిని పూర్తి చేసారు. జగనన్న గృహకాలనీలలో మెలిఖ సదుపాయాలు అరకొరగానే ముగిసాయి.

ప్రముఖ మెడ్లీమెడ్ సంస్థ ప్రజలకు రాయితీ ప్రకటన

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : స్థానిక వెటర్నరీ కాలనీలోని ప్రముఖ మెడ్లీమెడ్ సంస్థ ప్రజలకు రాయితీ ప్రకటన విడుదల చేశారు ఫార్మసీ, వ్యాపారాలు, వర్చువల్ పేషెంట్ కేర్ సొల్యూషన్లకు దేశపు అతి పెద్ద డిజిటల్ ప్లాట్‌ఫారమ్ అయిన మెడ్లీమెడ్ రిటైల్ ఫార్మసీ సాఫ్ట్ వేర్ మరియు ఫార్మసీ పాయింట్ ఆఫ్ సేల్ సిస్టమ్ మెడ్లీమెడ్ స్టార్ట్ జడ్ ఈఆర్పిని ప్రవేశపెట్టి నట్లుగా ప్రకటించింది. స్టార్ట్ జడ్ ఈఆర్పి ఫార్మసీల కోసం ఎండ్-టు-ఎండ్ సొల్యూషన్లను అందిస్తుంది. క్లౌడ్-ఆధారిత డిజిటల్ సొల్యూషన్ అయిన మెడ్లీమెడ్ స్టార్టెడ్ ఫార్మసీ వ్యాపార నిర్వహణను సులభతరం చేస్తుంది, సురక్షితమైన కార్యకలాపాలను నిర్వహించుకునేలా వీలు కల్పిస్తుందని అందరూ వినియోగించుకోవాలని విజయవాడ బ్రాంచ్ నుంచి సమస్త బ్రాంచ్ మేనేజర్ తెలిపారు.

'ఫైబర్ నెట్'కు హైస్కూల్ ఎంపిక

విశాలాంధ్ర-కూచిపూడి : కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగే ఫైబర్‌నెట్ ఏర్పాటుకు మొవ్వమండలంలోని కూచిపూడి సిద్దేంద్ర ఓరియంటల్ జెడ్పీ హైస్కూల్ ఎంపికైందని బిఎస్ఎన్ఎల్ జేఈ దినేష్ తెలిపారు. ఫైబర్ నెట్ ఏర్పాటుకు ఎంపికైన ఈ పాఠశాలను ఆపరేటర్ ఈశ్వరరావు బుధవారం పరిశీలించారు. ఈ కనెక్షన్‌ను రెండు మూడు రోజుల్లో ఏర్పాటు చేయడానికి సలహాలు చేస్తున్నారు. విద్యార్థులకు బోధనను కంప్యూటర్ ద్వారా అందజేసేందుకు ప్రాధాన్యత లభిస్తుందని బిఎస్ఎన్ఎల్ అధికారులు తెలిపారు.

మెగా మెడికల్ ఐ క్యాంప్

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్థానిక గొడుగుపేట కోటి సెంటర్ నందుగల కొల్లిపర వారి కళ్యాణ మండపంలో వాసవి క్లబ్స్, వాసవి కపుల్స్ క్లబ్, వాసవి వనిత క్లబ్ వారి మూడు క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా మెడికల్ ఐ క్యాంప్ జరిగినది. ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూషన్ వారి సౌజన్యంతో ఈ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం బీదలకు నేత్ర పరీక్షలు సుమారుగా ఒక వంద మందికి జరిపి ఆపరేషన్ అవసరమైన వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చి వారికి ఆపరేషన్ ఎప్పుడు చేసేది తెలియపరుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుడివాడ వెంకట గున్నయ్య శెట్టి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కపుల్స్ అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్, సెక్రటరీ తమ్మన మధుసూధన ప్రసాద్, వాసవి క్లబ్ అధ్యక్షులు అన్నం అశోక్, సెక్రెటరీ తమ్మన పవన్, ట్రెజరర్ మాటూరి దీపు,వాసవి క్లబ్ వనిత అధ్యక్షురాలు జల్లూరు దివ్య, సెక్రటరీ తమ్మన అనురాధ వాసవి క్లబ్ ఐపిఓ ఎందూరు సురేష్ డిపిఓ శ్రీకాకుళపు రేణుక రాణి , జెడ్ సివేముల శిరీష, తూనుగుంట్ల రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

దేశ సేవలో స్కౌట్స్ అండ్ గైడ్స్ ముందుండాలి: మేయర్ భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దేశసేవలో స్కౌట్స్ అండ్ గైడ్స్ ముందుండాలని విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం భవానీపురంలోని నేతాజీ హైస్కూల్‌లో వరల్డ్ స్కౌట్స్ అండ్ గైడ్స్ థింకింగ్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం స్కౌట్స్అండ్ గైడ్స్ ఫౌండర్ రాబర్ట్ స్టీవెన్ సన్ స్మిత్ బెడెన్ పవెల్, ఆయన సతీమణి రీటా స్మిత్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మేయర్ కు స్కూల్ ప్రిన్సిపల్ కే.అరుణకుమారి పూల మొక్కను బహుకరించారు. మేయర్ మాట్లాడుతూ విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విభాగాల్లో చేరి సోషల్ సర్వీస్ కార్యక్రమాల్లో పాల్గొని దేశానికి, రాష్ట్రానికి సేవలు అందించాలని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసిస్టెంట్ స్టేట్ కమిషనర్ డి. ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచాన్ని శాంతియుతంగా ఉంచేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని చెప్పారు. ఆపదలో ఉన్న వారిని, తోటి వారిని ఆదుకోవడమే స్కౌట్స్, గైడ్స్ లక్ష్యమని ఆయన అన్నారు విద్యార్థి దశలోనే స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరడం వలన క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవర్చుకొని దేశానికి సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన నేతాజీ హై స్కూల్ చైర్మన్ కె. తిరుపతిరెడ్డిని ఆయన అభినందించారు. నేతాజీ హై స్కూల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన రాజ పురస్కారం అవార్డుకు ఎంపిక

అయ్యారని ,త్వరలోనే రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారం అందుకుంటారని ఆయన వివరించారు. ప్రముఖ న్యాయవాది బాయన హేరంబకుమార్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఏ పీ బి ఎస్ జి ప్రముఖులు కెపిఆర్ బి .శర్మ, డి ఎల్, నారాయణ, ఇండియన్ నేవీ అవార్డు గ్రహీత షేక్ మస్తాన్, రిటైర్డ్ ఆర్మీ అధికారి కేకే. నరసింహారావు, వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నాయకులు ఎస్కే అబ్దుల్ కరీం, నేతాజీ హై స్కూల్ డైరెక్టర్లు కే. రాజేష్ ,కే .దినేష్ తదితరులు పాల్గొన్నారు.

దివిసీమలో అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి

విశాలాంధ్ర-అవనిగడ్డ : స్వాతంత్ర సమర యోధుడు భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి మౌలన అబుల్‌కళాం ఆజాద్ వర్ధంతిని దివిసీమలో ఘనంగా నిర్వహించారు. బుధవారం కలాం ఆజాద్ వర్ధంతిని పురస్కరించుకుని వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు ఆదేశాల మేరకు పట్టణ పార్టీ అధ్యక్షులు అన్నపరెడ్డి రామదాసు ఆధ్వర్యంలో మౌలాన అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి దేశానికి ఆయన చేసిన సేవలను కొనిఆడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషా, పంచాయితీ ఉపసర్పంచ్ కోడూరు సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ గాజుల జయగోపాల్, రాజశేఖర స్వామి వారి దేవస్థాన పాలకమండలి చైర్మన్ సింహాద్రి రామనాథ్, అవనిగడ్డ, పాతఎడ్లంక మాజీ సర్పంచ్‌లు నలుకుర్తి పృథ్వీరాజ్, సైకం బాబూరావు, ఎం.పి.టి.సి తోట గణేష్, నేతలు పాల్గొన్నారు.

MANAPPURAM HOME FINANCE PVT. LTD.

మనప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
పూర్వపు మనపురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్,
సిఐఎన్ : యు65923కె12010పిటిసి039179, యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్‌స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093.

డిమాండ్ నోటీసు

ఈ క్రింది రుణగ్రహీతలు కంపెనీ నుంచి వారు పొందిన రుణ సౌకర్యం యొక్క అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రుణాలను నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ)గా వర్గీకరించడమైనది. ఈ విషయమై కంపెనీకి వారు అందించిన చివరిగా తెలిసిన చిరునామాలకు సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2000 కింద సెక్షన్ 13(2) కింద నోటీసు జారీ చేయడమైనది. దానికి అదనంగా పైన పేర్కొన్న రుణగ్రహీతలకు సమాచారం నిమిత్తం ఈ బహిరంగ ప్రకటన ద్వారా రుణగ్రహీతలకు తెలియపర్చడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ ఎల్ఏఎన్/బ్రాంచ్ పేరు	ఏర్పాటు చేయబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి హామీగా పెట్టిన ఆస్తి వివరాలు	ఎన్‌పిఏ తేదీ	నోటీసు పంపిన తేదీ & మొత్తం బాకీ
01	గొర్రుముచ్చు నాగమణి, గొర్రుముచ్చు నాగేశ్వరరావు/MA90COLONS000005009759/విజయవాడ	ఆర్ఎస్ నం. 315/1, ఆరఎస్.నం.6-236, అసెస్‌మెంట్ నం.1023, డి.నం.5-34/1, ఈదర గ్రామ పంచాయతీ, ఈదర గ్రామం, అగిరిపల్లి మండలం, నూజివీడు పి.ఓ, అగిరిపల్లి, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్- పిన్: 521211	06-02-2023	09/02/2023 & రూ.502384/-

చట్టంలోని సెక్షన్ 13(2) కింద జారీ చేసిన ఈ నోటీసు తేదీ నుంచి 60 రోజులలోగా మొత్తం బకాయిలను చెల్లించవలసిందిగా పై రుణగ్రహీత/లకు విజ్ఞప్తి చేయడమైనది. (ఇప్పటికే మీరు చెల్లించినట్లయితే దయచేసి దీనిని విస్మరించగలరు) బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైన పక్షంలో సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 నిబంధనల ప్రకారం పైన పేర్కొన్న విధంగా నోటీసు జారీ చేసిన తేదీ నుంచి 60 రోజుల గడువు ముగిసిన పిమ్మట తదుపరి చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

తేదీ : 23-02-2023, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, మనప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో కార్కినోస్ హెల్త్‌కేర్ భాగస్వామ్యం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సాంకేతిక ఆధారిత అంకాలజీ ప్లాట్‌ఫామ్ కార్కినోస్ హెల్త్‌కేర్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)తో భాగస్వామ్యం చేసుకుని మూడు రోజుల పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్‌ను హైదరాబాద్‌లో ఫిబ్రవరి మూడు నుంచి 5 వరకూ నిర్వహించనుండగా, మొహాలీ క్యాంపస్‌లో ఫిబ్రవరి 3, 4 తేదీలలో నిర్వహించింది. ఇనిస్టిట్యూట్ విద్యార్థులతో పాటుగా ఈ నగరాలలో నిరుపేద వర్గాలకు చెందిన వ్యక్తులకు ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలను జరిపే అవకాశం కల్పిస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా ఐఎస్‌బీ, మొహాలీ క్యాంపస్‌లలో 500 మందికి పైగా పరీక్షలు నిర్వహించారు. ఈ రెండు క్యాంపస్‌లలోనూ 400కు పైగా హెచ్‌పీవీ పరీక్షలు చేయడంతో పాటుగా మహిళల్లో అండాశయ, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలనూ చేశారు.

మోడల్ డివిజన్‌గా అభివృద్ధి చేస్తాం : వెలంపల్లి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలోని 41వ డివిజన్‌లో సమస్యలు పరిష్కరించి మోడల్ డివిజన్‌గా అభివృద్ధి చేస్తామని స్థానిక ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. స్థానిక భవానిపురం ప్రాంతంలోని 41, 42 డివిజన్ పరిధిలోని పలు వీధుల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొను ఇబ్బందులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగితెలుసుకుని సూచనలు చేశారు. డివిజన్ పరిధిలోని ఖాళీ స్థలాలు ప్రజలకు అందుబాటులో ఉండేలా పార్కులుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో దర్గా ప్లాంట్లలో అవసరమైన రోడ్ల ఏర్పాటు చేయటంతో పాటుగా మరుగుదొడ్లను సత్వరమే ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావటం జరుగుతుందని తెలిపారు. హెచ్‌బీ కాలనీలో లోతట్టు రోడ్లను మెరక చేసి భవానీపురం రైతుబజార్ రోడ్ విస్తరణ

అవకాశాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ పర్యటనలో స్థానిక కార్పొరేటర్లు పీ.చైతన్యరెడ్డి, మొహమ్మద్ ఇర్ఫాన్, సిటీ ప్లానర్ ప్రసాద్, ఈఈ నారాయణమూర్తి, ఏడీహెచ్ శ్రీనివాసు, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ అరుణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

అంబేద్కర్ పార్క్ పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం కృష్ణలంక ప్రాంతంలోని అంబేద్కర్ పార్క్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్క్ ఆవరణలో పచ్చదనాన్ని పెంపొందించటం, నిరూపయోగంగా ఉన్న రోప్ వేకు అవసరమైన మరమ్మత్తులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పార్క్‌లో స్థానిక ప్రజలకు వినియోగపడే విధంగా సైకిల్, వాకింగ్ ట్రాక్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ కేవీ.సత్యవతి ఈఈ ఏఎస్ఎన్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

'వైఎస్సార్ లా నేస్తం' న్యాయవాదులకు వరం

విశాలాంధ్ర-విజయవాడ(కృష్ణలంక) : జూనియర్ న్యాయవాదులకు వృత్తి పరంగా ఎదురయ్యే ఆర్థిక ఇబ్బందులను తట్టుకుని న్యాయవాది వృత్తిలో స్థిరపడేలా ప్రభుత్వం వైఎస్సార్ లా నేస్తం ద్వారా ఆర్థికసాయాన్ని అందిస్తోందని కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. వైఎస్సార్ లా నేస్తం పథకం ద్వారా యువ న్యాయవాదులకు అందించే ఆర్థిక సాయాన్ని బుధవారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆయన క్యాంప్ కార్యాలయం నుండి బటన్ నొక్కి న్యాయవాదుల ఖాతాల్లో నగదును జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్, ఎమ్మెల్యేలు మల్లాది విష్ణువర్ధన్, వెలంపల్లి శ్రీనివాస రావు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించి జిల్లాకు చెందిన 158 మంది న్యాయవాదులకు రూ.7 లక్షల 90 వేల ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో మంది న్యాయవాదులు కక్షిదారులకు న్యాయాన్ని అందించేందుకు నిత్యం న్యాయవాది వృత్తికే అంకితమవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రహ్మణ కార్పొరేషన్, గ్రంథాలయ ఛైర్మన్లు బీ.శ్రీకాంత్, జమల పూర్ణమ్మ, న్యాయవాదులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

ఆర్థిక ప్రగతికి బ్యాంకర్ల సహకారం అవసరం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లా ఆర్థిక ప్రగతికి బ్యాంకర్లు సహకారం, సంక్షేమ అభివృద్ధి పథకాల లబ్దిదారులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేసి అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలపండంలో భాగస్వాములు కావాలని జిల్లా జాయింట్ ఎస్.నుపూర్ అజయ్ అధికారులను కోరారు. స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం జేసీ అధ్యక్షతన జిల్లా కన్సల్టేటివ్(డిసిసి), డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూకమిటీ (డిఎల్ఆర్‌సి) బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలో ప్రాధాన్యత రంగాలకు రూ.16,628 కోట్లు రుణలక్ష్యం కాగా రూ.14,154 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రాధాన్యేతర రంగాలకు అదనంగా రూ.10,144 కోట్లు లక్ష్యానికి రూ.27,021 కోట్లు అందజేసినట్లు తెలిపారు. వ్యవసాయ రంగానికి పంట రుణాల కింద ఖరీఫ్‌లో రూ.5,515 కోట్లు రుణాలు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు రూ.4,310 కోట్లు అందజేయగా, రబీలో రూ.4,234 కోట్లు రుణాలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు రూ.2,668 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏపీ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ విష్ణువర్ధన్, యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ రజనీకాంతారావు, ఆర్‌బీఐ ఏజీఎం రెహమాన్, నాబార్డ్ డీజీఎం మిల్లింద్ చౌల్సాకర్, ఎల్‌డీఎం కోటేశ్వరరావు, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, వీఎంసీ యూసీడీ పీవో శకుంతల, టిట్కో పీవో చిన్నోడు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందిలేకుండా రోడ్డు నిర్మాణం : జేసీ

రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా జాతీయ రహదారి విస్తరణ పనులు జరగాలని జేసీ ఎస్.నుపూర్ అజయ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. విజయవాడ-ఖమ్మం గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా బుధవారం జేసీ జీ.కొండూరు మండలం పినపాక, గడ్డమణుగు చెరువు, మాధవరం గ్రామాల పరిధి లోని వ్యవసాయ భూముల్లో గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారిపై నేషనల్ హైవే అథారిటీ అధికారులు వేసిన సరిహద్దు రాళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రహదారి విస్తరణలో సరిహద్దు రాళ్ళు పాతేటప్పుడు ఆయా వ్యవసాయ భూములకు సంబంధించి రైతులకు ముందుగా సమాచారం అందించాలన్నారు. సాగు చేస్తున్న పంట వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. జి.కొండూరు మండలం మునగపాడు గ్రామ సచివాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ ఉద్యోగుల మూమెంట్ రిజిస్టర్, అర్జీల పరిష్కార నివేదికలను పరిశీలించి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి లబ్దిదారునికి చేరువ చేసే విధంగా సచివాలయ అధికారులు విధులు నిర్వహించాలన్నారు. ఈ పర్యటనలో తహశీల్దార్ రోహిణీదేవి, ఎంపీడీవో పీ.అనురాధ, ఆర్ఐ సర్వేశ్వరరావు, మండల సర్వేర్ మంగేష్కర్, ట్రాన్స్‌కో ఏఇ పాల్గొన్నారు.

పన్నులు చెల్లింపుపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : పన్ను చెల్లింపు దారులు సకాలంలో పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులకు సూచించారు. నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బెసెంట్ రోడ్‌లో 98వ వార్డ్ సచివాలయాన్ని సందర్శించి అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పని తీరును, రికార్డ్‌లను పరిశీలించారు. 23వ డివిజన్‌లోని 93, 97, 98, 25వ డివిజన్‌లోని 94, 95, 96వ సచివాలయ అడ్మిన్లు, రెవిన్యూ అధికారులతో సమీక్షించి పన్ను వసూలు విధానం అడిగి తెలుసుకున్నారు. మార్చి నెలాఖరు లోపు వడ్డీ లేకుండా పన్నులు చెల్లించేలా చర్యలు తీసుకుని ఆస్థి పన్ను, వాటర్ టాక్స్, సేరేజ్, ఖాళీ స్థలాల పన్నులు వసూళ్ళ శాతాన్ని ఆదేశించారు. పన్నులు సకాలంలో చెల్లించని వారిపై తగిన చర్యలు తీసుకుని సకాలంలో పన్నులు చెల్లించేలా చూడాలని సూచించారు. 100 శతం డీ అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ అనసూయదేవి, జోనల్ కమిషనర్ సృజన, సచివాలయ వార్డ్ అడ్మిన్‌లు పాల్గొన్నారు.

వయస్సులో వృద్ధుడు, పరుగులో యువకుడు

78 ఏళ్ల వయస్సులో మల్లిఖార్జునరావుకు పతకాల పంట : కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : వయస్సులో వృద్ధుడయిన మల్లిఖార్జునరావు పరుగులో యువకుడని, ఎనిమిది పదుల వయస్సులో నడక, పరుగు పోటీల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాల పంట పండిస్తూ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచారని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. కలకత్తాలో నిర్వహించిన జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్ చాంపియన్ షిప్ 2023 పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన నగరంలోని టీచర్స్ కాలనికి చెందిన కనగాల మల్లికార్జునరావును బుధవారం కలెక్టర్ తన కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 78 ఏళ్ళ వయస్సులో నడక, పరుగు పోటీల్లో యువకులతో సమానంగా పతకాలు సాధించడం ఆశ్చర్యానికి గురిచేస్తోందన్నారు. ఇటీవల కలకత్తాలోని వివేకనంద యువ భారతి కిరంగన్ అండ్ సాయి స్పోర్ట్ కాంప్లెక్స్‌లో ఈ నెల 14వ తేది నుంచి 18వ తేది వరకు నిర్వహించిన జాతీయ స్థాయి నడక పరుగు పోటీల్లో మల్లికార్జునరావు 21 కిలో మీటర్ల పరుగును 2 గంటల్లో పూర్తి చేసి రికార్డు సృష్టించి చాంపియన్ షిప్‌ను సాధించడంతో పాటు 3 గోల్డ్ మెడల్స్‌ను సాధించి రాష్ట్రానికి, జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తెచ్చారన్నారు. మల్లికార్జునరావు మాట్లాడుతూ చిన్నతనం నుండి తనకు వ్యవసాయం పట్ల ఆసక్తి ఉండేదని ఉదయాన్నే వ్యాయామాన్ని ముగించుకొని వ్యవసాయ పనుల్లో పాల్గొనేవాడినని తెలిపారు. కో-ఆపరేటివ్ సొసైటీలో ఉద్యోగం చేసి పదవీ విరమణ చేసానన్నారు. ఇప్పటి వరకు ప్రతి నిత్యం వేకువజామునే నడక, పరుగు వంటి వ్యాయామ కార్యక్రమాల్లో పాల్గొంటానని తెలిపారు.

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమన్వయ సమావేశం

విశాలాంధ్ర-గంపలగూడెం : నెమలి గ్రామంలో వేంచేసి ఉన్న వేణుగోపాల్ స్వామివారి బ్రహ్మోత్సవాలు వచ్చేనెల ఐదవ తేదీ నుండి పదవ తేదీ వరకు జరిగే (స్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై)స్వామి వారి కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లపై బుధవారం సాయంత్రం మూడు గంటలకు స్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సంబంధిత అధికారుల, గ్రామ పెద్దల, గ్రామస్తుల సూచనలపై సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంబంధిత అధికారులైన ఎంపీడీవో ఎర్రమల పిచ్చిరెడ్డి, ఎంఆర్ఓ జిట్టా బాలకృష్ణారెడ్డి గంపలగూడెం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వి సతీష్, సంబంధిత మండల స్థాయి అధికారులు స్వామివారి పై ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు గ్రామ పెద్దలు, భక్తజనులు , ఆలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

విద్యుత్ డీఈ గా రామకృష్ణ

విశాలాంధ్ర-తిరువూరు: తిరువూరు సబ్ డివిజన్ విద్యుత్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా రామకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నూజివీడు డి ఈఈగా పనిచేస్తున్న ఆయన బదిలీపై తిరువూరులో నియమితులయ్యారు. విధులు నిర్వహిస్తున్న పోతురాజు నూజివీడు బదిలీ అయ్యారు.

సీసీ రహదారుల నిర్మాణం తనిఖీ

విశాలాంధ్ర-తిరువూరు: తిరువూరు నగర పంచాయతీలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్లను కమిషనర్ బాలకృష్ణ బుధవారం తనిఖీ చేశారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణం జరపాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. కట్టులేరు పంపింగ్ స్కీం నుంచి పైప్ లైన్లు లీకేజీ లేకుండా మరమత్తు చేయాలని ఆదేశించారు.

చట్టన్నవరంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

విశాలాంధ్ర-వీరులపాడు: జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అన్ని విధాలుగా విఫలం అయిందని చట్టన్నవరంలో బుధవారం నిర్వహించిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో బాగంగా మండల క్లస్టర్ ఇంచార్జ్ చీదిరాల భరత్ రెడ్డి విమర్శించారు. వీరులపాడు మండలం చట్టన్నవరం గ్రామంలో తెలుగుదేశం కార్యకర్తలతో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భారత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు నుండి తీవ్ర వ్యతిరేక ను తట్టుకోలేక ప్రజలను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యాలయం పై దాడులకు పాల్పడుతున్నారని,మొన్న గన్నవరం సంఘటనే దీనికి నిదర్శనం, వారే దాడులు చేసి, విధ్వాంసం చేసి మరల టీడీపీ వారిపై అక్రమ కేసులు పెట్టడం చూస్తుంటే జనాన్ని, దాడులతో భయపెట్టి మరల అధికారంలోకి రావాలని చూసున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో యూనిట్ ఇంచార్జ్ వి. మల్లి, కొమ్మినేని వెంకటపతి,కోట భరత్ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బుధవారం విజయవాడ పాయకాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాయకాపురం ప్రజాశక్తినగర్‌కు చెందిన మందాల సుధా(30) భర్త దేవరాజు ఆటోడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. భర్త మద్యంకు అలవాటుపడ్డాడని భార్యభర్తల మధ్య గొడవ జరిగింది. ఈనేథప్యంలో భర్త ఇంటిలోకి నుండి వెళ్లిపోయాడు. ఇప్పటి వరకు ఇంటికి తిరిగిరాలేదని మనస్థాపం చెందిన సుధా ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పాయకాపురం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు మండలపరిషత్తు సమావేశం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలపరిషత్తు సమావేశం గురువారం స్థానిక మండల కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ తెలిపారు. ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి అధ్యక్షతన సాయంత్రం 3గంటలకు జరిగే ఈ సమావేశానికి తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కె.రక్షణనిధి ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారన్నారు. అన్ని శాఖల అధికారులు, సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆమె కోరారు.

బీ షెల్‌కాల్ స్ట్రాంగ్ ప్రచారం ప్రారంభించిన టోరెంట్ ఫార్మా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో సుప్రసిద్ధ ఫార్మా బ్రాండ్లలో ఒకటైన టోరెంట్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ ఇటీవలనే తమ మొట్టమొదటి, 12 వారాల పాటు జరిగే సుదీర్ఘమైన ప్రచారాన్ని టీవీ, డిజిటల్ మీడియా కోసం విడుదల చేసింది. ఈ ప్రచారం, 'బీషెల్‌కాల్ స్ట్రాంగ్' ద్వారా ఈ ఫార్మా సంస్థ తమ బ్రాండ్ షెల్‌కాల్ 500 మార్కెట్ లీడర్‌గా వెలుగొందడం చెప్పడంతో పాటుగా దాక్టర్లు సూచించిన నెంబర్ వన్ కాల్షియం సప్లిమెంట్ - ఓవర్ ద కౌంటర్ (ఓటీసీ) కాల్షియం సప్లిమెంట్‌గా మారడాన్ని వెల్లడిస్తుంది. భారతదేశంలో 40 శాతం మందికి పైగా కాల్షియం లోపంతో బాధపడుతుంటే, 79 శాతం మంది విటమిన్ డీ లోపంతో బాధపడుతున్నారు. ఈ ప్రచారం ద్వారా ఒకరి జీవితంలో కాల్షియం ఆవశ్యకతను వెల్లడిస్తుంది.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర-విజయవాడ : మొఘలరాజపురం సెక్షన్, మహాత్మా గాంధీ ఇండోర్ విద్యుత్ ఉపకేంద్రం, 11కేవీ జమ్మి చెట్టు ఫీడర్ , గిరిపురం ఫీడర్ల పరిధిలో విద్యుత్ మరమ్మత్తులు నిర్వహణ నిమిత్తంది గురువారం ఉదయం 8:00 నుండి 10 గంటల వరకు వివిధ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని విజయవాడ టౌన్ ఏపీసీపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజనీర్ బి.వి.సుధాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపి వేయు ప్రాంతములు : మధు గార్డెన్ ఏరియా, ఏఎస్ రామారావు రోడ్డు, శాంతినగర్, జమ్మి చెట్టు సెంటర్, జమ్మి చెట్టు రోడ్, ఉడ్ పేట, బాదవ పేట, వాటర్ ట్యాంక్ రోడ్డు, శిఖామణి సెంటర్, జయరాజ్ స్ట్రీట్, నైస్ బార్ రోడ్డు, రామశాస్త్రి వీధి, గిరిపురం, రెడ్ సర్కిల్, అంబేద్కర్ కాలనీ, కస్తూరిబాయిపేట కొంతభాగం, రైల్వే క్వార్టర్స్, రైల్వే క్లబ్ తదితర ప్రాంతములు ఉన్నాయి. కావున ఆయా ప్రాంత విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు.

నేడు జిల్లా హ్యాండ్‌బాల్ జట్ల ఎంపిక

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : స్థానిక ఇందిరాగాంధి మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో కృష్ణాజిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీన సీనియర్ మహిళల జట్లను, జూనియర్ బాలుర జట్టును ఎంపిక చేయనున్నట్లు కృష్ణాజిల్లా హ్యాండ్‌బాల్ కార్యదర్శి ఎస్.వంశీ కృష్ణప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి పి.సత్యనారాయణరాజు తెలిపారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన సీనియర్ మహిళల జట్టును ఈ నెల 25 నుంచి 27 వరకు పశ్చిమగోదావరి జిల్లాలో జరిగే 8వ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. అదేవిధంగా జూనియర్స్ విభాగంలో ప్రతిభ కనబరచిన క్రీడాకారులు మార్చి 03 నుండి 05 వ తేదీ వరకు కర్నూల్‌లో జరిగే 8వ రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారుర. ఆశక్తి కలిగిన క్రీడాకారులు 23వ తేది సాయంత్రం సాయంత్రం 4.00 గంటలకు జరిగే సెలక్షన్స్‌కు హాజరవ్వాలన్నారు.

నేడు సీజ్ చేసిన వాహనాల వేలం

విశాలాంధ్ర-వీరులపాడు: వివిధ రకాల ఎక్సైజ్ కేసులలో పట్టుబడి సీజ్ చేయబడిన వాహనాలను గురువారం వీరులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వేలం నిర్వహిస్తున్నట్లు ఎస్సై సోమేశ్వరరావు తెలిపారు. ఈ వేలం పాటలో వీరులపాడు, కంచికచర్ల, చందర్లపాడు, నందిగామ మండల కు సంబంధించిన వాహనాలు వేలంపాట వేయనున్నట్లు ఎస్సై తెలిపారు.

విక్రమ్‌కి యూబిఓ ఇంటర్నేషనల్ ప్రొఫెషనల్ బాక్సింగ్ టైటిల్

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఈ నెల 18 నుంచి యూనివర్సల్ బాక్సింగ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో డిల్లీలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో నగరానికి చెందిన విక్రమ్ నాయుడు ఫెదర్ వెయిట్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను కైవశం చేసుకున్నాడు. అన్ని విభాగాల నుంచి 24 మంది బాక్సర్లు టోర్నీలో తలపడ్డారు. ఎనిమిది రౌండ్‌ల మ్యాచ్‌లో వరుస పంచ్‌లతో ప్రత్యర్థిపై పైచేయి సాధిస్తూ నాల్గవ రౌండ్ నాకౌట్ చేశాడు. విక్రమ్ నగరంలోని ఇందిరాగాంధి మున్సిపల్ స్టేడియంలోని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ (శాప్) బాక్సింగ్ కోచ్ పత్తి ఐసాక్ వద్ద శిక్షణ పొందుతున్నాడు. ఈ సందర్భంగా బుధవారం టైటిల్ సాధించిన విక్రమ్‌ను, కోచ్ ఐసాక్‌ను ఉమ్మడి కృష్ణాజిల్లాల క్రీడాప్రాధికార సంస్థ సియిఓ యు.శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఛీఫ్ కోచ్ ఎస్.ఏ.అజీజ్ లు అభినంధించి, శాలువాతో సన్మానించారు.

జగన్ అరాచక పాలన సాగిస్తున్నారు

విశాలాంధ్ర-కంచికచర్ల: పట్టణ పరిధిలోని జుజ్జూర్ రోడ్డు లో మూల్వారి వీధిలో ఇదేం కర్మ రా మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి మాజీ ఎమ్మెల్యే కలియ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన కొనసాగిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు టౌన్ పార్టీ అధ్యక్షులు వేమ వెంకటరావు టిడిపి మండపాటి ఉపాధ్యక్షులు గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ గుత్త ఓంకార్ గూడవల్లి గణేష్ కోగంటి నాని మాజీ ఎంపీటీసీ సభ్యురాలు బాణావత్ త్రివేణి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణావత్ సైదులు బుడ్డి సూర్య ప్రకాష్ మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు నల్ల నాగుల అరుణమండల తెలుగు యువత అధ్యక్షులు వెలగా రామకృష్ణ ప్రదీప్ జానీ శేషం వెంకటేశ్వరరావు పరాల శ్రీనివాసరావు పఠాన్ బాజీ ఖాన్ కోపూరి ఫణి కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బెజవాడ ధాబాకు బిజినెస్ మింట్ - 23 అవార్డు

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : నగరంలోని బెజవాడ ధాబా మల్టీ క్యూషన్ రెస్టారెంట్కు ' బిజినెస్ మింట్ - 2023' అవార్డు లభించిందని రెస్టారెంట్ అధినేత వైకుంఠ వాసవరావు ముక్కు తెలిపారు. నగరంలోని బెంజిసర్కిల్ వద్ద గల రెస్టారెంట్‌లో బుధవారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోజన ప్రియులకు ఆంధ్రా వంటకాలతో పాటు, సౌత్ ఇండియన్, నార్త్ ఇండియన్ వంటకాలను రుచి చూపించడంలో చక్కటి నాణ్యతా ప్రమాణాలను పాటిస్తున్నందుకు ఈ అవార్డు తమకు లభించిందని తెలిపారు. రెండు సంవత్సరాల క్రితం ప్రారంభమైన బెజవాడ ధాబా రెస్టారెంట్ ప్రస్తుతం నగరంలో నాలుగు ప్రాంతాలకు విస్తరించిందని తెలిపారు. గత 15 ఏళ్లుగా తాను హెరిటల్ ఇండస్ట్రీలో ఉండటం కారణంగా నగర వాసులకు చక్కటి రుచికరమైన వంటకాలు నాణ్యతతో అందించడంతో పాటు, మరింత మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో బెజవాడ ధాబాను ప్రారంభించినట్లు వివరించారు. సాధారణంగా దాబా అంటే రోడ్డు ప్రక్కన ఉంటుందని అందరూ అనుకుంటారని, భిన్నంగా ఆలోచించి ఎ.సి.లో దాభా ఉండే విధంగా తమ రెస్టారెంట్లను దాబాలాగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. తమ సిబ్బంది సహకారంతోనే నేడు నాలుగు రెస్టారెంట్లకు విస్తరించడంతో పాటు 50 మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. తమ వద్ద నార్త్ ఇండియన్, సౌత్ ఇండియన్ వంటకాలతో పాటు పెళ్లి భోజనం. బాహుబలి తారకి, మండీస్ ప్రత్యేకత అన్నారు. పూర్తిస్థాయి ఫ్యామిలీ రెస్టారెంట్ గా తీర్చిదిద్దినట్లు తెలిపారు. గత ఏడాది కూడా తమ రెస్టారెంట్ కు అవార్డు లభించిందని పేర్కొన్నారు.

అంగవైకల్యం ప్రతిభకి అడ్డంకి కాదు



విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : శివాపురంలో ఎంపియుపి పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న బాణావత్ సందీప్ డ్రాయింగ్ ,పెయింటింగ్ లో మంచి ప్రతిభ కల్గిన విద్యార్థి. ఏ బొమ్మనైనా చూడగానే చక్కగా గీయగల నిపుణత తనలో ఉందని గుర్తించిన శెట్టిపోగు రాము మాస్టర్ తనకి కావాల్సిన వాటిని అందించి ప్రోత్సహించడం జరిగింది .ఇటీవల మదర్ తెరిసా ఫౌండేషన్ వారు నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ మండలస్థాయి పోటీల్లో అంబేద్కర్ చిత్రపటం గీసి ప్రథమ స్థానం సాధించాడు . గణిత దినోత్సవం నాడు శ్రీనివాసరామానుజన్ పటం గీసి ప్రథమ స్థానం సాదించాడు . బొమ్మలు గీయడం ,బొమ్మలు చేయడంలో కూడా మంచి నైపుణ్యం చూపించి, మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.చిత్రపటం చక్కగ గీశాడు . పాఠ శాలలో ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో మంచి చిత్రాలని గీస్తున్నాడు. మండల విద్యాశాఖాధికారి రవీంద్ర స దీప్ లో ఉన్న ప్రతిభని చూసి ఆశ్చర్య పోయి అభినందించారు . భవిష్యత్ తో మంచి ఆర్టిస్ట్ గా ఎదగాలని పికాసో ,రవివర్మ లా చిత్రాలు గీయాలని అంగవైకల్యాన్ని జయించి ప్రపంచ మోటివేషనల్ స్పీకర్ నెక్ విజ్ కిక్ ఆదర్శం అని అంగవైకల్యం టాలెంట్ కి ఆటంకం కాదని మనోధైర్యమె గొప్ప ఆయుధమని తనని వెన్నంటి ప్రోత్సహించిన రాము మాస్టర్ కి ఉపాధ్యాయులు రాధాదేవి ,రామలక్ష్మణ ,సుధాకర్ మాస్టర్లకి కృతజ్ఞతలు తెలిపాడు .

ప్రశ్నించడం మూర్ఖత్వం కాదు

విశాలాంధ-నందిగామ: ప్రశ్నించడం మూర్ఖత్వం కాదు. అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పకపోవడమే మూర్ఖత్వం అని నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విమర్శించారు. నందిగామ పట్టణం కాకాని నగర్ నందు బుధవారం ఉదయం పట్టణ తెదేపా కౌన్సిలర్లు, మరియు తెదేపా నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధి సామాన్యుడు అడిగిన ప్రశ్నకు సైతం సమాధానం చెప్పాలన్నారు. గత 15 రోజులుగా నందిగామ పట్టణంలో చెట్లు నరకడం అభివృద్ధిగా చూపిస్తున్నారని తెలిపారు. గన్నవరం సంఘటన చాలా బాధాకరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్ కామసాని సత్యవతి, టిడిపి పట్టణ అధ్యక్షులు ఏచూరి రాము, వడ్డెల్లి సాంబశివరావు,టిడిపి నందిగామ మండల అధ్యక్షులు వీరంకి వీరాస్వామి,కె.లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాతృభాషా దినోత్సవం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ కార్యక్రమాన్ని విస్సన్నపేటలోని విద్యాలయాల్లో నిర్వహించారు. మండలంలోని కొండపర్వ ఎంపీయూపీ పాఠశాల హెచ్ఎం ఇ.జయరామ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రాంగణంలో తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి 'ఘర్ ఘర్ కో జనసేన'

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : జనసేన పార్టీని ప్రజల్లో మరింతగా బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి, మైనార్టీ నాయకులు షేక్ గయాజుద్దీన్ (ఐజా)చెప్పారు. ప్రజల్లో, ముఖ్యంగా మైనార్టీలకు జనసేన పార్టీని మరింత చేరువ చేసేందుకు త్వరలో ఘర్ ఘర్ కో జనసేన కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఐజా ప్రకటించారు. బుధవారం సాయంత్రం భవానిపురంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనసేన పార్టీ కోసం తాను అహర్నిశం కృషి చేస్తున్నానని, జనసేనాని పవన్ కళ్యాణ్ ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చూడాలని లక్ష్యంతో తాము పార్టీని ప్రజల్లోకి తీసుకెళుతున్నామని ఆయన వివరించారు. పవన్ కళ్యాణ్ ఆశయాల సాధనలో భాగంగా లక్షలాది రూపాయల సొంత ఖర్చుతో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. తాను జనసేన పార్టీ అభివృద్ధి కోసం గట్టిగా నిలబడి పనిచేస్తూ వస్తున్నానని వివరించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కోసం,పార్టీ కోసం ఎటువంటి త్యాగానికైనా సిద్ధమని ఐజా ప్రకటించారు. ముస్లిం మైనార్టీలు ఎక్కువగా ఉన్న 40వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షుడిగా ఉన్న తన స్థానంలో వేరే వ్యక్తిని కూర్చోబెట్టి జనసేన సభ్యత్వ నమోదు చేయడం సమంజసంగా లేదని విమర్శించారు. తన పట్ల జనసేన నగర అధ్యక్షుడు పోతినమహేష్ వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని ఐజా ధ్వజమెత్తారు. ప్రజల్లో తనకున్న ఆదరణను చూసి ఓర్చుకోలేకపోతున్న కొంతమంది నాయకులు తనపై గుర్రుగా ఉండటం సరైనది కాదని హెచ్చరించారు. జనసేన పార్టీ కోసమే పనిచేయడం ప్రతి జన సైనికుడి కర్తవ్యం అని, వ్యక్తిగత అజెండాలకు పార్టీలో చోటు లేదని గ్రహించాలని అన్నారు. తాను ఏ సామాజిక సేవా కార్యక్రమం చేసిన జనసేన కోసమేనని గయాజుద్దీన్ చెప్పారు. జనసేన పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నానని ఆయన వివరించారు. తమకు ఇష్టం లేని నాయకులపై కోవర్ట్ లంటూ ముద్ర వేసి అణగదొక్కాలని చూసే సంస్కృతిని కొంతమంది నాయకులు ఇప్పటికైనా విడనాడాలని సలహా ఇచ్చారు. ఎవరు పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్నారు అనే విషయమే పార్టీ అధినాయకత్వం ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటూనే ఉందని తెలిపారు.

సౌత్‌జోన్ త్రోబాల్‌లో ఆంధ్రాకు రెండవస్థానం

- జూనియర్స్ బాలబాలికల విభాగంలో మూడవస్థానం

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఎర్నాకుళంలో నిర్వహించిన సౌత్‌జోన్ త్రోబాల్ చాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు సీనియర్ బాలుర విభాగంలో రెండవ స్థానం సాధించినట్లు ఏపీ త్రోబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సులోచనా తెలిపారు. జూనియర్ బాలబాలికల విభాగంలో మూడవ స్థానం సాధించినట్లు ఆమె తెలిపారు. జూనియర్ బాలికల విభాగంలో అత్యుత్తమ ఆటతీరుతో సౌమ్య బెస్ట్ ప్లేయర్ అవార్డును సొంతం చేసుకుందని వివరించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఏపీ త్రోబాల్ అసోసియేషన్ పి.శిరీషా, అడ్వైజర్ పి.సత్యనారాయణరాజులు అభినంధించారు.

CHANGE OF NAME

I, P. VASANTHA Legally wedded wife of POTTABATHINA BALA BHASKAR, PPO/Corr PPO/JNCorr No.08/14/B/08284/2001, Residing at D.No.41-20/5-62, High School Road, Kalpana Prints Road, Krishna Lanka, Vijayawada, Krishna District, Andhra Pradesh, Pin - 520013. do hereby declare that i have changed my name to POTTABATHINA VASANTHAKUMARI. That both names P.VASANTHA and POTTABATHINA VASANTHAKUMARI pertain to one and the same person.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభ వార్త..!

విజయనగరంలోని మా

వరుణ్ డెంటల్ కేర్

నందు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మరియు పెన్షనర్స్‌కు ఫీరీయింబర్సుమెంట్ సదుపాయం కలదు.

వివరములకు సంప్రదించవలసిన అడ్రస్ :

RTC కాంప్లెక్స్ దగ్గర, లోయర్ ట్యాంక్ బండ్ రోడ్, విజయనగరం.

ఫోన్: 9290 33 66 33

VELAGAPUDI RAMAKRISHNA SIDDHARTHA ENGINEERING COLLEGE

(AUTONOMOUS)

Affiliated to JNTUK Kakinada, AICTE approved, NBA & NAAC accredited and ISO 9001:2015 Certified Institution

Kanuru, Vijayawada-7. Website:www.vrsiddhartha.ac.in ; email:principal@vrsiddhartha.ac.in

(Sponsors : Siddhartha Academy of General & Technical Education - Vijayawada)

Applications are invited for regular recruitment through University Selection Committee for the following teaching positions:

DEPARTMENTS	FACULTY POSITIONS
CE, CSE, ECE, EEE, EIE, IT, ME, Physics, Mathematics, Chemistry & English	ASSISTANT PROFESSORS

- Qualification, experience and pay scales - as per AICTE norms.
- Application proforma can be downloaded from College website.
- Filled-in application forms along with proof of educational qualifications and experience have to be sent in closed envelopes superscribed "for faculty position in VRSEC" to the Principal, another copy to The Registrar, JNTUK Kakinada-533003. (A.P).
- Last date for submission of application forms along with enclosures is 25-02-2023.
- Interviews will be conducted by JNTUK, Kakinada.

Vijayawada
Dt.22-02-2023

(Sd/-) Principal